
దాసరి
నారాయణరావు
నిర్మాత
మాగంటి రవీంద్రనాధ్ చౌదరి
నిర్వహణ
బాపినీడు
శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
యవ్వనం
కాటేసింది

శ్యాంప్రసాద్ ఆర్ట్సు పిక్చర్సు **యవ్వనం కాటేసింది**

ఇది **దాసరి నారాయణరావు** తయారీ

నటులు నటీమణులు

కృష్ణంరాజు	**జయచిత్ర**
మురళీమోహన్	**టి పద్మిని**
రావు గోపాలరావు, కొమ్మినేని	బేబీ విజయ
పర్వతనేని భాస్కరరావు, ఏచూరి	రత్నకుమారి
భాస్కరరావు, శ్యాంబాబు, కోటిలింగం	కల్పనారాయ్
వీరయ్య, సింగలూరి, మాస్టర్ కుమార్	పుష్ప, కల్పన

స్పెషల్ అప్పియరెన్సెస్ :

గుమ్మడి, అల్లు రామలింగయ్య, మాడా మరియు జానకి

నిర్మాత :
మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి

నిర్వహణ :
విజయ బాపినీడు

విడుదల :
లక్ష్మీ ఫిలింస్

కల్పన కాలేజీలో చదువుతూ హాస్టల్‌లో వుంటోంది రేవతి ఆమె రూమ్‌మేట్. వతి సుమతీశతకం. ఎప్పుడూ నీతులు చెబుతూ వుండేది.

అదేహాస్టల్‌లోవుంటున్న 'విజయ' అలాకాదు రాత్రిళ్ళ చాటుగాసినిమాకు చెక్కేయటంఎలాగో ఆమెకుతెలుసు. వార్డెన్ పట్టుకుంటే బిక్క మొహంవేసి, వార్డెన్‌ని ఏ రకంగా మస్కా కొట్టించాలో ఆమెకు తెలుసు. బజారులో ఎన్నో సెక్స్ పుస్తకాలు వుంటాయి. అవన్నీ విజయ దగ్గర వుండేవి. వాటిని స్నేహితురాళ్ళకి చాటుగా సరఫరా చేసి, డబ్బులు వసూలుచేసేది. అటువంటి విజయ స్నేహంలో పడిపోయి, కల్పన రేవతితో తగాదా పెట్టుకుంది.

ఒకసారి అంతాకలిసి పిక్‌నిక్‌కు వెళ్ళటం జరిగింది. సుమతీ శతకం (రేవతి) ఆ పిక్‌నిక్‌కు రాలేదు. సముద్రం ఒడ్డున కూర్చుని 'లవ్' ఆడుకుంటున్న ప్రేమ జంటను చూసేసరికి కల్పన హృదయం రెపరెపలాడిపోయింది. అలాగే ఆమె దృష్టిలో మరో ప్రేమికుల ప్రేమకలాపం పడింది. ఆమెకి ఒళ్ళంతా వేడెక్కిపోయి నట్టయింది.

"అందరికి బోయ్‌ఫ్రండ్‌లు వుండగాలేందీ-తనకీ ఓ బోయ్‌ఫ్రండ్ వుంటే ఎంతబాగుండు'' అనుకుంది కల్పన. ఆమె వాలకం పసిగట్టాడు రాజు. పి.యు.సి. ఫెయిల్ కాండిడేట్. కల్పనను మచ్చిక చేసుకునేందుకు ఆమె హాసల్‌చుట్టూ తిరగటం ప్రారంభించాడు. కల్పన తనకో బోయ్‌ఫ్రండ్ దొరికాడనే మురిపంలో పడిపోయింది. విజయ, కల్పనకు ధైర్యంచెప్పి ఆమెను రాజుతో సినిమాకు పంపింది.

రాజు ఆమెను ఓ బంగళాలోకి తీసుకెళ్ళాడు. కల్పనకు చెప్పలేనంత భయం ఆందోళనా కలిగాయి. అక్కడి నించి పారిపోవాలని అనుకున్నదిగాని, ఆమెకు మనస్సు ఆధీనం తప్పి, పరవశత్వంలో రాజుకి లొంగిపోయింది.

ఆ తరువాత ఆమె రాజుకోసం వెదకని వీధిలేదు.

ఇహ తనకు విషమే శరణ్యమని కల్పన భావించింది. స్నేహితురాలిని పడుకోనిచ్చి, ఆమె విషం తాగివేసింది.

ఆ తరువాత ....?

○ పాటలు ○

పాట నెం. 1 రచన : వీటూరి

పాడినది : సుశీల

ఎరుగని సుఖమే ఎదురుగ నిలిచింది
ఏదో కోరిక ఎదలో రగిలింది.... లాలలా .... లాలలా ....
పరుగులు తీసే నాలో వెచ్చదనం
పొంగే కడలిలా ఉరికే యవ్వనం
అమ్మ.... మ్మా.... అమ్మ ...మ్మా
నాలో రేపెను పరవశం
పడుచుదనానికి పానుపువేసింది
వలపుల పాటకు పల్లవి పాడింది ॥ఎరుగని॥

ప్రతి చిరుగాలి పలికే వేణువుగా
జతగా ఎవరో పిలిచారు కొంటెగా
ప్రతి చిరుగాలి పలికే వేణువుగా
జతగా ఎవరో నడిచారు నీడగా
అమ్మ... మ్మా.... అమ్మ.... మ్మా....
ఈ జగమే తోచెను వింతగా
ఏ సడి విన్నా ఏదో పులకింత
కన్నెతనానికి కమ్మని గిలిగింత
లలలా.... లలలాల.... ॥ఎరుగని॥

పాట నెం. 2 రచన : దాశరథి

పాడినది : బాలసుబ్రహ్మణ్యం, కుమారి జయశ్రీ

అలా అలా నవ్వాలి
నవ్వాలి... అలా అలా నవ్వాలి
ఆ నవ్వులోని వెన్నెలలన్నీ
నా జీవితాన విరబూయాలి ॥నవ్వాలి॥

వయసు తోటలో వలపు బాటలో
నీవే నేనై నేనే నీవై
జీవితం సాగనీ
తీపి తీపి కలలన్నీ నేడే పండనీ
చిన్ని కృష్ణుడే యింట వెలసెలే
జోజో బాబూ లాలీకన్నా బజ్జో హాయిగా
నిన్ను చూసి మురిసేము ఎంతో నిండుగా ॥నవ్వాలి॥

ఇంటి దివ్వెగా కంటిపాపగా
నీవూ బాబూ వుంటే చాలూ యిల్లే స్వర్గమూ
ఈ స్వర్గం కలకాలం యిలావుండనీ ॥నవ్వాలి॥

పాట నెం. 3 రచన : ఉత్పల
పాడినది : బాలసుబ్రహ్మణ్యం

సంసారం ఒక చక్కని వీణ
సంతోషం ఒక కమ్మని రాగం
ఆ కమ్మని రాగమే ఈమె
నా కందిన సుగుణాల సీమ ॥సంసారం॥

నవ్వించదంటే అధరంవరకే
నటించదంటే గుమ్మంవరకే
చెప్పించదంటే నా చెవి వరకే
కోపం వచ్చిందంటేనో
కొద్దిపాటి మౌనంవరకే ॥సంసారం॥

ఈ చెలివంటి యిల్లాలుంటే
సంసారం ఒక స్వర్గం కాదా
ఏ జన్మకైనా ఈమే నా చెలి
కావాలని నే కోరుకుంటాను ॥సంసారం॥

పాట నెం. 4 రచన : ఉత్పల
పాడినది : వాణీ జయరాం

ఇటు కాల నాగు
యిటు వేటకాడు
ఎటు దారిలేని
ఒక చిన్ని లేడి

మును పోకనాడు
ముని పల్లెయని
పోయెను లేడి
బోయె పల్లెకు ॥అటు కాల నాగు॥

చిన్నది కనుక
మనసు పడింది
దారితప్పి అది తల్లడిల్లింది
సెలయేరొకటి
లేడినిచూసి
సేద తీర్చినది
ఆదుకున్నది ॥అటు॥

చల్లని యేరు
చేసిన మేలు
లేడికి కృష్ణుడు
తోడయినాడు
ఇంతటి దేవుడు
అండగవున్నా
ముందటి వ్యథలో
మునిగే వుంది ॥అటు॥

జగతికి వెరచి
చెప్పదు తాను
చేసిన తప్పు
హృదయం తెరచి
విప్పని హృదయం
వ్యథలకు నిలయం
కృష్ణా నాకిక
నీవే శరణు ॥అటు॥

శ్రీ పద్మనాభ - విజయవాడ-3.

సాంకేతికవర్గం

కథ –	పంజు అరుణాచలం	కెమెరా –	కన్నప్ప
పాటలు –	డా॥ దాశరధి, వీటూరి, ఉత్పల	మ్యూజిక్ –	చక్రవర్తి
నేపథ్యం –	బాలసుబ్రహ్మణ్యం, సుశీల, వాణీజయరాం	ఎడిటింగ్ –	సత్యం
సాంగ్స్ రికార్డింగ్ & రీరికార్డింగ్ –	జెమినీ రికార్డింగ్ థియేటర్ పి. వి కోటేశ్వర్రావు	కళ –	కళాధర్
		మేకప్ –	రమేష్
పబ్లిసిటీ –	రఘు	స్టిల్స్ –	కృష్ణ
నృత్యం –	రాజు, శేషు	కాస్ట్యూమ్స్ –	సుబ్బారావు
ప్రెస్ పబ్లిసిటీ –	లక్ష్మి పబ్లిసిటీస్		

ఈ సినిమాకు పేరు పెట్టినవారు :

శ్రీ యస్. కె. అచార్య పాలకొల్లు

శ్రీమతి కె. యస్ ప్రబోధిని మద్రాసు-17

శ్రీ నల్లి మల్లేశ్వరరావు హైద్రాబాద్-37

శ్రీ విడుంగి లక్ష్మీనరసింహారావు కొత్తగూడెం

శ్రీ గుత్తా గాంధి బాటప్రదు


శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
యవ్వనం
కాటేసింది